నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్
శనివారం
30 ఆగస్టు 2025

# ఎన్ఎఫ్బిఎస్ కింద పేదలు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 29:-**జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్బిఎస్)కింద దారిద్ర్య రేఖ దిగువనున్న వారు దరఖాస్తు చేసుకునేలా రిసోర్స్ పర్సన్స్ అవగాహన కల్పించాలని స్థానిక మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ కోరారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ మీటింగ్ హాలులోమెప్మా రిసోర్స్ పర్సన్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుషులు లేదా మహిళలు సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని తమ కుటుంబానికి అందించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. అంత్యోదయ అన్నా భీమా యోజన, జనశ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు పథకానికి అనర్హులన్నారు. పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయం మెప్మా సెక్షన్ లో సమర్పించాలని, దరఖాస్తుతో మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం, వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలన్నారు. సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం, ఆధార్ లింక్ చేసిన బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలు,ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలన్నారు.నల్గొండ జిల్లాకు పథకం కింద 3,500 మందికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ స్థాయిలో కమీషనర్ జాబితాను పంపించాలన్నారు.

## నేరేడుచర్లలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారుల సన్మానం



**నేరేడుచర్ల ఆగస్టు29 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్చంద్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన ఇటీవల సీఎం కప్ సాధించిన,సౌత్ జోన్ మరియు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలో పాల్గొన్న క్రీడాకారులు రాపోలు అభిషేక్, మాచర్ల వివేక్, నన్నెపంగా సాయి ,మల్లికంటి తేజస్వి రాష్ట్రస్థాయి చెస్ క్రీడాకారిణి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ అధ్యక్షత నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో కూడా ప్రతిభ కనబరచాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి దేశ ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు,%ూవీజీఖీ% కట్ట. శ్రీనివాస్ రెడ్డి,,%గ్ూూ% పెంచికల్ దిన్న ప్రధానోపాధ్యాయులు %వా%. శ్రీనివాసరావు, క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, సభ్యులు మూలగండ్ల వెంకటరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, శావయ్య,పిడి లు యాదగిరి, ఏసు పాదం, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

సెర్ఫ్ సిబ్బంది బదిలీలు

## గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో ఆదేశాల మేరకు 53 మందికి స్థానచలనం



**సిరిసిల్ల ఆగస్టు 29 నవభూమి బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేశారు.జిల్లాలోని ఎల్ 2, ఎల్ 1, ఎంఎస్ సీసీఎస్ 53 మంది ఉద్యోగులకు శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కౌన్సిలింగ్ నిర్వహించి, బదిలీ చేశారు.కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి,,అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతికి ఘనంగా కుంకుమ పూజ



**రామగిరి, ఆగస్టు 29 (నవభూమి న్యూస్):**రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని ఏ బ్లాక్ లోని ఏ బ్లాక్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో మహిళా మణులు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు.వినాయక సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతిఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజ కార్యక్రమాలను నిర్వహించి ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహిళా మణులు కుంకుమ పూజలు నిర్వహించి ఆ బొజ్జ గణపయ్యను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో వినాయక సేవా సమితి నిర్వాహకులలు ఎర్రం శంకర్, చింతం మహేందర్, పందుల సోమశంకర్, పందుల సతీష్, అరుణ్, సురేష్, లక్ష్మణ్, మహిళా మణులు భక్తులు పాల్గొన్నారు.

## నిర్మాణాలు వేగవంతం కావాలి

**జనగామ నవభూమి ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు నిరుపేదలకు సొంత ఇంటి కల సాకరం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టినఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లాలో వేగ వంతంగా జరుగాలన్నారు.రఘునాథ్ పల్లి మండలం మేకల గట్టు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు ఈసందర్భంగా కలెక్టర్ లబ్ధి దారులతో మాట్లాడుతూ,నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక ఉచితంగానే ప్రభుత్వమే ఇస్తుందని మేస్త్రిలు నిర్ణయించిన ధర ప్రకారం ఇల్లు కట్టాలని, ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు మేస్త్రిలకు ఎక్కువ ధర డబ్బులు ఇవ్వకూడదన్నారు.ఇళ్లు నిర్మించు కుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులను ఎప్పటి కప్పుడువిడుదలచేస్తుందన్నారు.ఇసుక,మొరం తదితర సామాగ్రి విషయంలోఏమైనాసమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మేకల గట్టు నుండి జీబితండాకు వెళ్లే రోడ్ వద్ద నిర్మించినబ్రిడ్జిమీద విద్యుత్ పలు మరమ్మత్తులను త్వరతిగతిన పూర్తిచేసి ప్రయాణికులకు వినియోగంలోకి తీసుకరావాలని ఆర్అండ్బి, విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈకార్యక్రమంలో మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు



## జాతీయ క్రీడా దినోత్సవం మేజర్ ధ్యానచంద్ జయంతి

# సందర్భంగా మండల స్థాయి సెలక్షన్స్



**నేరేడుచర్ల ఆగస్టు29 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల మండల స్థాయి సెలక్షన్స్ క్రీడలను నేడు జాతీయ క్రీడా దినోత్సవం మేజర్ ధ్యానచంద్ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల నందు మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి నేతృత్వంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, పురపాలిక కమిషనర్ ఏ అశోక్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వం, మానసికోల్లాసానికి విద్యార్థులకు ఎంతగానో తోడ్పడతాయని భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని అభిలాషించారు స్థానిక ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ జాతీయక్రీడా దినోత్సవం రోజే మండల స్థాయి క్రీడలు ప్రారంభించుకోవడం సంతోషకరమని విద్యార్థుల క్రమశిక్షణకు క్రీడలు దోహదపడతాయని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని కోరారు పెంచికల్ దీన్నే జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర జాతీయస్థాయిలో ఆడే క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందుతున్నాయని గ్రామీణ స్థాయిలో కొందరు దాతల సహకారంతో ప్రోత్సాహంతో నిర్వహించుకుంటున్నామని అన్నారు ఇట్టి క్రీడల్లో గెలుపొందిన సెలక్షన్ అయిన వారిని ప్రోత్సహిస్తూ బహుమతులు అందిస్తున్న దాత మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి తగిన ప్రోత్సాహం ప్రతినిత్యం అందిస్తానని విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరారు కార్యక్రమంలో ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ ప్రతినిధులు ఎం యాదగిరి డి ఎస్ పాదం వి అశోక్ బి శ్రీనివాస్ కె భాస్కర్ ప్రియదర్శిని అరుణ ఆదినాఅరుణ ఉపాధ్యాయులు రషీద్ జానకి రాములు శౌరి నాగమణి బికోజి నరసింహారావు నాగమణి హష్రూన్ ఎన్ రామ్మూర్తి బాలు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ విమర్శలు మానుకోవాలి - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 29 నవభూమి** :ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం సింగసముద్రం సందర్శించిన సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ శుక్రవారం కేటీఆర్ చేస్తున్న విమర్శలు మానుకోవాలని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగసముద్రం పరిధిలోని ఏడు గ్రామాలలో 2500 ఎకరాల భూమికి జీవనాధారంగా ఉందన్నారు పూర్తిస్థాయి నీటిమట్టం రావడంతో అలుగులు పారుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించడం జరిగిందన్నారు గంభీరావుపేట మండలంలోని నర్మాలలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు గతంలో 15 సంవత్సరాలు అధికారంలో ఉండి తొమ్మిదవ ప్యాకేజీ పను లను పూర్తి చేయలేని అసమర్ధ ఎమ్మెల్యేగా మిగిలిపోవడం జరిగిందన్నారు నర్మాలప్రాజెక్టు కింద లింగన్నపేట వద్ద బ్రిడ్జిలు కట్టక ఈ ఇబ్బందికరమైన పరిస్థితులు దాపూరించాయని అన్నారు ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేస్తూ ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నప్పటికీ ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్యమంత్రిని విమర్శించడం అదేపనిగా పెట్టుకోవడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాలం పుష్కలంగా అవుతుందని గత రెండు సంవత్సరాల నుండి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సింగసముద్రానికి హారతినిచ్చి పూలు జల్లి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ మాజీ సర్పంచులు కొండాపురం బాల్ రెడ్డి పడిగల రవీందర్ నాయకులు లింగం గౌడ్ గిరిధర్ రెడ్డి చెన్ని బాబు. కల్లూరి బాపురెడ్డి మెండి శ్రీనివాస్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్ అంతర్పుల గోపాల్ గుర్రం రాములు కొండాపురం శ్రీనివాస్ రెడ్డి జజ్జరి దేవేందర్ వెంకటేష్ గౌడ్ గంట రమేష్ అందె బాలయ్య మైబు రామ్ చందర్. తదితరులు పాల్గొన్నారు

## కమిషన్‌లు రాలేదనే కాళేశ్వరం ప్రాజెక్టుపై

# మంథని ఎమ్మెల్యేకు అక్కసు



**రామగిరి, ఆగస్టు 29 (నవభూమిన్యూస్):** ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో కమీషన్‌లు వచ్చినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కమీషన్‌లు రాలేదనే మంథని ఎమ్మెల్యే ప్రాజెక్టుపై అక్కసు వెల్లబోసుకుంటున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని గోదావరినది వరద ప్రవాహాన్ని, మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిపురం గ్రామ సమీపంలోని పార్వతీ బ్యారేజీ దిగువ ఉన్న ప్రాంతాలను పరిశీలించామని, బ్యారేజీ గేట్లు మొత్తం ఎత్తి ఉన్నా గోదావరినది పోటు కమ్మి పొలాలు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల పొలాలే మునిగిపోయాయని అన్నారు. బ్యారేజీలు వృదా అని, బ్యారేజీల నీళ్ల వల్లే పంట పొలాలు మునిగిపోయి రైతులు నష్టపోతున్నారని మాట్లాడే వారు ఈనాడు బ్యారేజీ గేట్లు ఎత్తి ఉన్నా, ఒక్క చుక్క నీరు ఆపకుండా ఎలా మునిగిపోయాయో సమాధానం చెప్పాలన్నారు. చదువున్న సన్నాసిలా మంథని ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడని, ఇంత గొప్ప ప్రాజెక్టును నిర్వీర్యంచేసి ప్రజలకు అందుబాటులోకి రాకుండా చేశారని ఆయన మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ పారదర్శకంగా కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంటే మంథని ఎమ్మెల్యే కళ్లు మండిపోతున్నాయని దుయ్యబట్టారు. మంథని ఎమ్మెల్యే ఇక్కడ పుట్టలేదని,పెరుగలేదని, ఈ ప్రాంతంతోసంబంధం లేకపోవడం మూలంగానే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఒకప్పుడు ఖానాపూర్ శివారులోని బండలమడుగుతో తనకు నాలుగు ఎకరాల భూమి ఉండేదని, గోదావరి పోటు కమ్మి అండుపెట్టితే ఆ అండుల్లో తన తండ్రి నువ్వులు పండించాడని, అండుభూమిలో పంటలు పండించిన చరిత్ర ఇక్కడి రైతులకు ఉందని చెప్పారు. ఆంధ్రా ప్రాంతంలో రైతులు మూడు పంటలు పండిస్తారంటే చూడలేదని, తూర్పు పశ్చమ గోదావరి జిల్లాల్లో తరహాలో మూడు పంటలు పండించేలా ఎదుగుతున్నారనే మంథని ఎమ్మెల్యే కక్ష్యకట్టి ప్రాజెక్టును ఆపాలని చూస్తున్నాడని అన్నారు. ఆనాడు ఈ ప్రాంతా రైతాంగానికి ఏ కష్టం రాకుండా మాజీసీఎం కేసీఆర్ ప్రాజెక్టు కట్టడంతో పాటు కరెంటు, నీళ్లు, ఎరువులు అందించి మూడు పంటలు పండించే దిశగా ప్రయాణించేలా చేశాడని గుర్తు చేశాడు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో నాలుగు ఆఫీస్‌లు పెట్టిస్తే రియల్ ఎస్టేట్ దందా సాగిస్తూ ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తకుండా బరాజ్‌ల గేట్లు దించి రైతులకు సాగునీరు అందించేలా మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయాలని హితవు పలికారు. బీఆర్ఎస్ పేరు, కేసీఆర్ పేరు నియోజకవర్గంలో చిరకాలం ఉంటుందనే కక్ష్యతోనే మంథని ఎమ్మెల్యే కుట్రలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. 40ఏండ్లు మీ కుటుంబానికి ఈ ప్రాంత ప్రజలు ఏకదాటిగా అవకాశం ఇస్తే ప్రాజెక్టులు వృదా, ఈ ప్రాజెక్టులతోనే పంటలు మునిగిపోతాయని మంథని ఎమ్మెల్యే అనడం ఆయన అవివేకానికి నిదర్శనమని, మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయకపోయినా ఈప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులైనా ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. మంథని నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఈ ప్రాంత ప్రజలు, రైతులు సంతోషంగా ఉంటారనేది నేటి పరిస్థితులే సాక్ష్యమని ఆయన అన్నారు.

## 'నానో యూరియా'పై రైతులు అవగాహన కలిగివుండాలి

**కాటారం,ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని క్రాంతి కుమార్ ఫెర్టిలైజర్ దుకాణంలో శుక్రవారం రోజున వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నానో యూరియా వాడడం వలన ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. నానో యూరియా వాడడం వలన ఉపయోగాల గురించి తెలుసుకున్న రైతు అనుముల రాజబాపు వెంటనే పది లీటర్ల నానో యూరియాను కొనుగోలు చేశాడు.కావున నానో యూరియా పట్ల ప్రయోజనాల గురించి ప్రజలు తెలుసుకుని నానో యూరియా వాడాలని అధికారులు సూచించారు. అనంతరం మహాదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ పాల్,కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ,విస్తరణ అధికారి రాజన్న లు మండల కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కూడా తనిఖీలు నిర్వహించి యూరియా,ఇతర ఎరువుల స్టాక్ లను,స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు.యూరియా అధిక ధరలకు అమ్మిన,బ్లాక్ మార్కెట్ కు తరలించిన చట్టరీత్య చర్యలు తప్పవని దుకాణాదార్లకు హెచ్చరికలు జారీ చేసారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ వ్యవసాయ సహాయసంచాలకులు శ్రీ పాల్,కాటారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రాజన్న,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఎడ్ల సతీష్,పిఏసీఎస్ సిబ్బంది, ప్రైవేట్ డీలర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ





**రామగిరి, ఆగస్టు 29 (నవభూమి న్యూస్):**లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలో అనవేన రాజ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పేద కుటుంబానికి శుక్రవారం నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ మిత్రుడు రాజ్ కుమార్ పుట్టిన రోజు తీసుకొన్న మంచి నిర్ణయాన్ని అభినందిస్తునమని అలాగే సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదు అన్నదే మా లయన్స్ క్లబ్ ప్రధాన ధ్యేయమని, వీలు అయినంత వరకు పేద కుటుంబాలకు చేయూతనివ్వడం లయన్స్ క్లబ్ బాధ్యతగా భావిస్తున్నాము.పేద ప్రజల అండగా నిలబడటమే నిజమైన సేవ. ఇలాంటి సేవా కార్యక్రమాలు క్లబ్ సభ్యుల సహకారంతో మరింత విస్తృతంగా సేవ కార్యక్రమాలు కొనసాగిస్తాము అని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ కురుమల్ల కుమార్,గడ్డి శ్రీకాంత్,కొయ్యగా సంపత్,గొల్లపల్లి అభిలాష్ గౌడ్ ,శీలం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సన్మానం



**రామగిరి, ఆగస్టు 29 (నవభూమి న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలని ఆధ్వర్యంలో ఈ రోజు ప్రఖ్యాత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ జీవిన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నాము . సభ అధ్యక్షత మ్యాజిక్ రాజా వహించగా శుక్రవారం కోల్ ఇండియా,జాతీయ, రాష్ట్ర ,జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న ముకేష్ కుమార్, కె ఏల్ ఎన్ ప్రసాద్, బి సదానందం,అగ్గి నాగరాజు,సారం చంద్రశేఖర్,పుల్లయ్య , అఖిల్ హాకీ మరియు ఇతర క్రీడాకారులను సన్మానించుకోవడం జరిగింది.అనంతరం క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మన ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు భావన, ఓటమిని ఓర్పుతో స్వీకరించడం నేర్పిస్తాయి. మనమంతా క్రీడాస్ఫూర్తిని మన జీవితంలో భాగం చేసుకోవాలి.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మనమందరం క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగడంతో పాటు ఓటమి ఒక పాఠం, గెలుపు ఒక ప్రేరణ గా తీసుకొని ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కో ఆర్డినేటర్ మెల్మూరి శ్రీనివాస్,కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, ఉపాధ్యక్షులు కేశవ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, లొంక కేసారం మాజీ సర్పంచ్ మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణంలోని స్థానిక రామాలయానికి చెందిన చీపురుశెట్టి సతీష్ (40) 108 అంబులెన్స్ డ్రైవర్ మద్యానికి బానిసై శుక్రవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ ఏ ఎస్ఐ వెంకయ్య తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సతీష్ 3 సంవత్సరాల నుండి భార్య పిల్లలు వేరువేరుగా ఉంటున్నారని,కుటుంబ కలహాలతో ఒంటరితనం భరించలేక మద్యానికి బానిసై తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ఐ తెలిపారు.

## కార్మెల్‌లో ఘనంగా జాతీయ క్రీడా,తెలుగు దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 29:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ స్కూల్లో ప్రిన్సిపాల్ సిస్టర్ లిజ్బెత్ జోష్ ఆధ్వర్యంలో,,జాతీయ క్రీడా,జాతీయ తెలుగు దినోత్సవ,ఎపారాసియా పేస్ట్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ లీస్ బేత్ జోష్ మాట్లాడుతూ...ఆటల్లో పిల్లలను ముందుకు తీసుకోవడానికి ఎంతో కృషి చేస్తామని తెలియజేశారు. అలాగే తెలుగు భాష తీయదనాన్ని గుర్తుచేస్తూ ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.






నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్
శనివారం
30 । ఆగస్టు । 2025

## తెలుగుభాషాదినోత్సవం

**నేరేడుచర్ల ఆగస్టు29 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం భాషోద్యమ పితామహుడు' గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భ్నంగభ.యంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,ఉపాధ్యాయులు,విద్యార్థులు రామ్మూర్తి పంతులుగారిచిత్రపటానికి పూలమాలలువేసినివాళులర్పించారు . “తెలుగు భాష -తల్లి భాష” మన మాతృభాష పట్ల అభిమానం కలిగి మక్కువతో భాషాభివృద్ధి సాధించాలని తద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునే వీలుందని రామ్మూర్తి పంతులుగారు తెలుగుభాషకు చేసినసేవ ఎనలేనిదని కొనియాడారు ఇదే సందర్భంగా పాఠశాలలో గౌరవ కలెక్టర్ గారి ఆదేశాలనుసారం నేటి నుండి పది రోజులు పాటు పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులు తెలుగు భాష చక్కగా చదవడం,వ్రాయడంలో మెరుగుదల సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు బికోజి ,రామమూర్తి ,బాలు, మరియు రషీద్ ఖాన్ జానకి రాములు ,శౌరి, నరసింహారావు నాగమణి వెంకటేశ్వర్లు,అశ్రున్,యాదగిరి నాగేష్ వినోద్,లాలు సాయిబ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లమారి రమేష్‌కు చిరు సత్కారం



**కాటారం,ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గంలో డైరెక్టర్‌గా కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ దేవరాంపల్లి గ్రామానికి చెందిన పిల్లమారి రమేష్ ను నియమించడం పట్ల దేవరాంపల్లి గ్రామ ప్రజలు,మహిళలు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు.గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మహిళలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని డైరెక్టర్ రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు చేశారు.తమ గ్రామానికి చెందిన పిల్లమారి రమేష్‌కు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ ప్రజలు,మహిళలు కృతజ్ఞతలు తెలియ జేసారు.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి సిఎచ్. మధుసూదన్





**కాటారం,ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రోజున జిల్లా వైద్య శాఖ అధికారి సిఎచ్. మధుసూదన్ సందర్శించారు.సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు,వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గల ల్యాబ్ ను,ఫార్మసీ లను పరిశీలించారు. ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవల గురించి పేషంట్ల ను అడిగి తెలుసు కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్.సిఎచ్ మధుసూదన్,జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.సందీప్,కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక,స్టాఫ్ నర్స్,ల్యాబ్ టెక్నీషియన్ పుష్ప,సాగర్,ఫార్మాసిస్ట్ రసియా,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల బహుకరణ



**కాటారం,ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున జాతీయ క్రీడా దినోత్సవం (మేజర్ ధ్యాన్ చంద్ జయంతి) సందర్భంగా దాతల సహాయ సహకారాలతో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ చేశారు.ఈ క్రీడ దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఫిజికల్ డైరెక్టర్ రాధ,యం.శ్రీనివాస్, పి.కుమార్, ఏ.రవీందర్,జి.విఏందర్, ఏం.సాహిదాబేగం,ఏం.చైతన్య, బి.వెంకటరమణ, డి.శ్రీధరాచార్యులు సహాయ సహకారాలు అంద జేసారు.ఇట్టి కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయుడు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఉపాద్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యతను,శారీరక మానసిక ఆరోగ్యం,అభివృద్ధిలో క్రీడల పాత్ర గురించి అవగాహన కల్పించారు.క్రీడలు శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,చిన్న తనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని,క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటమి లను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు.క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధన నే ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాద్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కడవెండి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కోటి నిధులు: ఎమ్మెల్యే



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 29:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలోని వానకొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులపై హైదరాబాద్ లోని పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తన నివాసంలో ఏండోమెంట్స్ శాఖ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 1 కోటి నిధులు మంజూరయ్యాయని ఎండోమెంట్ అధికారులకు తెలిపారు.ఈ నిధులతో చేపట్టబోయే పనులను కళ్యాణ మండపము, అన్నదాన సత్రం, పనులను తక్షణమే ప్రారంభించి, ఆలయాన్ని భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఎండోమెంట్స్ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..వానకొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం కడవెండి గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకని,భక్తులు అధిక సంఖ్యలో దర్శనానికి వచ్చే దృష్ట్యా ఆలయ ప్రాంగణంలో మౌలిక వసతులను త్వరగా పూర్తి చేయాలని,రహదారి సౌకర్యాలు, దీపాలంకరణ, తాగునీటి సౌకర్యం వంటి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలి అని సూచించారు.

### గణపతి మండపాల వద్ద

## అంగరంగ వైభవంగా కుంకుమ పూజలు

**కాటారం,ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా మూడవ రోజు శుక్రవారం రోజున మండపాల వద్ద మహిళలు కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.కాటారం మండల కేంద్రంలో రెడ్డి గాండ్ల సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు, అర్చనలు నిర్వహించి,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు.అలాగే కాటారం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన గణపతి మండపం వద్ద కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.చింతకాని క్రాస్ గణేష్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణపతికి అభిషేకాలు,అర్చనలు అంగరంగ వైభవంగా నిర్వహించి,అనంతరం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.పోతులవాయి గ్రామంలో ప్రతిష్టించిన గణపతి మండపం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజలు నిర్వహించారు. కాటారం మండల కేంద్రంలోని బృందావన్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయకునికి 108 రకాల నైవేద్యాలతో రకరకాల వంటకాలు చేసి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు.ఆదర్శ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిత్య పూజల అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఎర్రగుంటపల్లె లో ప్రతిష్టించిన గణపతి మండపం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భజన బృందం వారి ఆధ్వర్యంలో 24 గంటలు భజన సంకీర్తనలు చేశారు.అధిక సంఖ్యలో భజన భక్తులు పాల్గొని స్వామి వారి సంకీర్తనలు చేశారు. సాయంత్రం వేళలో గణపతి మండపాల వద్ద అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని వివిధ రూపాల్లో దీపాలతో అలంకరణ చేశారు.అనంతరం వచ్చిన భక్తులకు పూజారులు రాంభట్ల కృష్ణమోహన్ శర్మ, మాడుగుల నాగరాజు శర్మ,నిఖిల్ శర్మ,సురేష్ శర్మ లు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





## జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ


**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(29):** జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో వరంగల్ ఎంపి డాక్టర్,కడియం.కావ్య పాల్గొన్నారు.విద్యార్థులుచదవుతో పాటు క్రీడల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) లో జాతీయక్రీడాదినోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గ్రామీణాప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యం అధికంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఎంపీ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు.వరంగల్లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు ఇచ్చారని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు క్రీడా పాఠశాలతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం మంజూరు రాబోతుందని పేర్కొన్నారు. స్పోర్ట్స్ స్కూళ్లలో పిల్లలకు అకడమిక్ విద్య అందడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగే అవకాశాలు ఉంటాయని ఎంపీ స్పష్టంచేసారు.భవిష్యత్తులో ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో కూడా మంచి ఉద్యోగాలు పొందే ఛాన్స్ కూడా ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వంకల్పిస్తున్నఅవకాశాలను సద్వినియోగం చేసుకునిజాతీయ అంతర్జాతీయస్థాయిలో రాణించా లన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## రాజేశ్వరి సేవాసదన్ అనాధ వృద్ధ ఆశ్రయాన్ని సందర్శించిన జడ్జి

**జనగామ నవభూమి ప్రతినిధి:** జిల్లా న్యాయ సేవ అధికారిసంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం మేరకు జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ రాజేశ్వరి సేవ సదన్ అనాధ వృద్ధ ఆశ్రమం గిర్నిగడ్డను సందర్శించినారు.ఈసందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులను పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. భోజన వసతులు ఎలాఉన్నాయి? టైంటు టైం పెడుతున్నారా? వృద్ధులకు ఎవరన్నా రక్త సంబంధీకులు ఉన్నారా?వారి పిల్లలు ఏం చేస్తున్నారు? ఈఆశ్రమంలో ఉండటానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్య పెన్షన్ వస్తుందా? అని అందరిని అడిగి తెలుసుకున్నారు.ఆశ్రమ%శీ%లో దుర్వాసన రావటంపై అక్కడ ఉన్నసిబ్బంది,ఆశ్రమం నడుపుతున్న నిర్వాహకురాలిని పిలిచి మరొకసారి సందర్శించినప్పుడు ఇలాంటి దుర్వాసన రాకూడదని హెచ్చరించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంచారు అదేవిధంగా వయోవృద్ధుల చట్టాలగురించి వృద్ధులందరికీ వివరించడం జరిగినది. అలాగే పిఎల్వీలు(పారాలీగల్వాలంటీర్లు) ఈవృద్ధాశ్రమంలోఉన్నవారియొక్క సమస్యలను పూర్తి వివరాలను వ్రాతపూర్వకంగా సేకరించి డిఎల్ఎస్ఏ జనగామకు అంద జేయాలనిఆదేశించారు.ఈకార్యక్రమంలో రాజేశ్వరి సేవాసదన్ అనాధ ఆశ్రమ%శీ% నిర్వాహకురాలు రాజేశ్వరి, పిఎల్వి శేఖర్, పిఎల్ వి జితేందర్లు పాల్గొన్నారు.




## విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో పాల్గొనాలి


### ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**కల్వకుర్తి,ఆగస్టు 29,నవభూమి ప్రతినిధి:**ప్రముఖ హాకీ క్రీడాకారుడుధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని వై.ఆర్.ఎం జూనియర్ %ు%డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కబడ్డీ,రన్నింగ్ చైర్ గేమ్స్ నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా కళాశాల కరస్పాండెంట్ రాజేందర్ మాట్లాడుతూ, క్రీడలవల్లనే విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెరుగుతుందని, విద్యార్థినీ విద్యార్థులు క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని అన్నారు. ప్రిన్సిపల్ సదానందం గౌడు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ అని ఒలింపిక్స్ హాకీ విభాగంలో భారత్ కు గోల్డ్ మెడల్ అందించిన గొప్ప క్రీడాకారుడు ద్యాన్ చంద్ అని వారి జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం జరుపుతున్నారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అనంతరం సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ నవీన్ కుమార్ ని కళాశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్ మరియు లెక్చరర్స్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.వివిధ ఆటల పోటిల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు యాదయ్య, బాలరాజ్, రామకృష్ణ ,శ్రీనివాస్, ఉమేష్,శ్రీశైలం,ఇదమయ్య హుస్సేన్,భాగ్యలక్ష్మి శరత్,వెంకటయ్య విద్యార్థులు పాల్గొన్నారు.




## పోటీ ప్రపంచలో రాణించేందుకు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29 (నవభూమి ప్రతినిధి):** పోటీ ప్రపంచంలో రాణించడానికి విద్యతో పాటు కావలసన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని శ్రీదత్త విద్యాసంస్థల చైర్మన్ జీ పాండురంగారెడ్డి సూచించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దత్త విద్యాసంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యాసంస్థల చైర్మన్ జి పాండురంగా రెడ్డి సభను ఉద్దేశించి ప్రసంగించారు. క్రమశిక్షణకు పునాదిగా నాణ్యమైన విద్యను అందించడమే సంస్థ దార్శనికత అని చెప్పారు. వ్యక్తిగత వికాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి, పోటీ ప్రపంచలో రాణించేందుకు అవసరమయ్యే మెలకువలు తదితర అంశాలపైన విద్యార్థులకు పలు సూచనలు అందించారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ జీఎన్వి విభవ్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి ఇంజనీరింగ్ వృత్తిపరమైన ప్రపంచంలోకి అడుగుపెట్టినందుకు విద్యార్థులను అభినందించారు. ఈ కొత్త దశ విద్య వారి జీవితాలకు మార్గనిర్దేశం చేస్తుందని అన్నారు. చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జి. దేవేంద్ర విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మానవీయ విలువలతో కూడిన విద్యను అందించడం, సమాజానికి అర్థవంతంగా దోహదపడే సమర్థ ఇంజనీర్లుగా విద్యార్థులను సిద్ధం చేయడం శ్రీ దత్తా సంస్థల అంతిమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి. సంతోష్ కుమార్ పాత్ర, డాక్టర్ వర్ల భాను ప్రకాష్ రెడ్డి, డీన్ అకడమిక్స్, డాక్టర్ ఎస్. వెంకట అచ్యుతరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సెంథిల్ కుమార్, డాక్టర్ ఇ. మధుసూధన్ రెడ్డి పాల్గొన్నారు.



## నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

### కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు



**కాటారం,ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిదులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు ఒక ప్రకటనలో తెలియజేసారు. స్థానిక సంస్థలు( గ్రామ పంచాయతీ) - 2025 ఎన్నికల నిర్వహణ నిమిత్తం తయారు చేసిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లు వార్డు ల వారీగా తయారు చేసిన వాటిపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం రోజున ఉదయం 11 గంటలకు డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లలో అభ్యంతరాల పరిష్కారం కొరకు ముఖ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలియ జేసారు.కావున కాటారం మండలంలో ఉన్న జాతీయ మరియు రాష్ట్రీయ అన్ని పార్టీల మండల ప్రతినిధులు ఇట్టి సమావేశానికి హాజరు కాగలరని కోరాడు.

## క్రీడాకారులను సత్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**కాటారం,ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రోజు నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో కాటారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు ఏం.చంటి,బి.దేవేందర్, ఎస్.చరణ్ లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మెమెంటో అందజేసి సత్కరించాడు.ఈ కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్,డీఈఓ,గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఎచ్.రాజేందర్,పీడీ మహేందర్,పిఈటి శ్రీనివాస్,కోచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి



**జనగామ నవభూమి ప్రతినిధి:** ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను తెలపాలని వివిధ పార్టీల ప్రతి నిధులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ముసాయిదాఓటర్లజాబితా సిద్ధం చేయడం జరిగిందని దానిపై అఖిలపక్ష పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని, జిల్లాలోని వార్డుల్లో గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు.ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 29, 30వతేదీల్లో అందచేయాలన్నారు.జిల్లాలో 12 మండలాలలోని 280 గ్రామపంచాయతీలలో 2534 వార్డులకు గాను 2534 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో మహిళా ఓటర్లు 2,02,906 ఉండగా పురుషులు1,98,466ఇతరులు 8 మొత్తంగా 4,01,380 ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు.సెప్టెంబర్ రెండవ తేదీన ఫైనల్ లిస్ట్ రూపొందించడం జరుగుతుందని ఓటరుమార్పులు,చేర్పులు కూడా దరఖాస్తులు అందించ వచ్చునని న్నారు.బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని, సిబ్బంది కూడా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు.ఈఅఖిలపక్ష పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లాపంచాయతీఅధికారిస్వరూపడివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి ఎడవెల్లి.సోమమల్లయ్య, బృంగి భాస్కర్, భారత రాష్ట్ర సమితి రావెల రవి, బి నవీన్ నాయక్ బిజెపి ఏ.విజయభాస్కర్ ,సిపిఎం బి.వెంకట మల్లయ్య ,సిపిఐ సాప్పరి సోమయ్య,టిడిపి అజయ్ కుమార్, ఆర్టిఏసభ్యులు అభిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేయూత

**కల్వకుర్తి,ఆగస్టు 29,నవభూమిన్యూస్:**-మాడుగుల మండలంకలకొండ గ్రామంలో పర్యటించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి ఓ ఓ రాఘవేందర్ రెడ్డి.గ్రామానికి చెందిన తాండ్ర చెన్నయ్య ఆర్థిక ఇబ్బందులతో ఉండటానికి ఇల్లు కూడా లేని పరిస్థితికి తోడు అనారోగ్యంతో ఉన్న భార్య,కొడుకుల దీనపరిస్థితి తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,వారి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇస్తూ..వీలైనంత త్వరగా నిర్మాణం మధ్యలో ఆగిపోయినవారి ఇంటి నిర్మాణం పూర్తి చేస్తానని భరోసానివ్వడం జరిగింది.ఈ సందర్భంగాగ్రామస్తులు మాట్లాడుతూ..కష్టాల్లో ఉన్న తాండ్ర చెన్నయ్యకు ఇంటి నిర్మాణానికి హామీ ఇచ్చి,వారి ఇబ్బందులను తొలగించేందుకు అండగా నిలిస్తున్న సుంకిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా గ్రామస్తుల కోరిక మేరకు ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సుంకిరెడ్డి గారు,విద్యార్థుల విజ్ఞప్తి మేరకు వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోకొండల్ ,తాండ్ర విష్ణు,నాగిల్ల మాసయ్య,జిల్లెల శ్రీశైలం ,మేకల ఈశ్వర్,తాండ్ర చెన్నయ్య,ఉడుతల యాదయ్య,అందేకార్ ఈశ్వర్,%వీణ% అమీన్,జమీర్,రెడ్డెమోని రాములు,పెండెం వెంకటయ్య,పులి శ్రీశైలం,అండేకార్ నాగేష్, పసునూరి అమృతమ్మ,ఈశ్వరి బాయి, చింతపల్లి జంగయ్య.పల్లె వెంకటేష్.



## రైతులు శాపనార్థాలు పెడుతుంటే గొప్పలా..



రాఎల్లారెడ్డిపేట ఆగస్టు 29 నవభూమి: ఎల్లారెడ్డిపేట ఓ వైపు యూరియా లేక, కరెంటు రాక, ఎరువులు లేక, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెడుతుంటే తమ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం సిగ్గు చేటని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి మండిపడ్డారు. శుక్రవారం గంభీరావుపేట మండలం సింగ సముద్రం వద్ద కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మాట్లాడారు. రైతుల పక్షాన నిత్యం ఆలోచించేది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని ఇటీవల సింగ సముద్రంకు వచ్చే కాల్వ పూడిక తీత పనులను చేయించింది కేటీఆర్ అనే విశయాన్ని మరిచి స్థాయిని మించిన విమర్శలు చేస్తున్నారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్ మాట్లాడుతూ సింగసముద్రం మత్తడి దూకుతున్న సందర్భంగా రైతులు సంతోషంగా ఉన్న విశయం తెలుసుకుని దాన్ని సొమ్ము చేసుకునేందుకు అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే మిషన్ కాకతీయ పథకంలో అన్ని చెరువులను బాగు చేసిన చరిత్ర గుర్తుంచుకోవాలన్నారు. సకాలంలో ఎరువులియ్యలేరు కానీ సింగసముద్రం వద్దకొచ్చి పోజులు కొడుతున్నారన్నారు. మల్కపేట కాల్వ నీల్లు కూడా విడుదల చేయాలని పదేపదే కాంగ్రెస్ నాయకులకు రైతులు మొరపెట్టుకున్నా స్పందించలేదనే విశయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 48 గంటల గడువులో నీటిని విడుదల చేయాలని ఇచ్చిన హెచ్చరికతో బేంబేలెత్తి విడుదల చేశారని ఎద్దేవా చేశారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుందారపు కృష్ణారెడ్డి, నాయకులు గుల్లపల్లి నర్సింహారెడ్డి, కళ్యాణ్‌నాయక్, ఇల్లెందుల శ్రీనివాస్రెడ్డి, వంగ శివరాములు,బొమ్మనవేణి సత్యం, రామ భీమేశ్వర్, మొడుసు దేవరెడ్డి, వరద అనిత్ తదితరులు ఉన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి





కాటారం,ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:కాటారం మండల కేంద్రం లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ చైర్మన్ పంతకాని సమ్మయ్య హాజరై మాట్లాడుతూ ముందుగా విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ పిల్లలు చిన్న వయసులోనే ఏదో ఒక క్రీడా జాతీయ స్థాయి లేక అంతర్జాతీయ స్థాయిలో లక్ష్యం పెట్టుకోని దానికి తగ్గట్టుగా కష్టపడి లక్ష్యం చేరుకుంటే మీకు మీ తల్లితండ్రులకు రాష్టానికి దేశానికి పేరు ప్రతిష్టలు వస్తాయి అని అన్నారు. అలాగే క్రీడలతో ఆరోగ్యం శరీరక దృఢత్వం మెరుగు పడుతాయి అని అన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నాడు. అనంతరం శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారుల సమక్షంలో కేక్ కట్ చేసి,విద్యార్థులకు డాక్టర్ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అరటి పండ్లు పంపిణి చేసారు.రాష్ట్ర స్థాయిలో క్రీడ లలో ప్రతిభ కన బర్చిన విద్యార్థులకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, డాక్టర్ బండి శ్రీనివాస్,డోంగిరి చంద్రయ్య, ఆత్మకూరి కుమార్ యాదవ్, మారుపాక రాజేంద్ర ప్రసాద్, పంతకాని మల్లికార్జున్,మద్ది సంపత్,నాగరాజు, కోచ్ లక్ష్మణ్,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాదురావుపేట జీపీలో గ్రామసభ

### కాటారం తహసీల్దార్ నాగరాజు

కాటారం, ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి:కాటారం మండలం లోని గూడూరు గ్రామంలో చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ లో బాగంగా గూడూరు (పెద్ద చెరువు) ట్యాంక్ విస్తరణ కొరకు శనివారం రోజున ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు కాటారం తహసీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేసారు.కావున ఇట్టి కార్యక్రమంలో భూ నిర్వాసితులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: రాపాక





పాలకుర్తి నవభూమి ఆగస్టు 29: పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు..జనగామ జిల్లా దేవరుప్పల మండలంలోని రామరాజు పల్లి,నిర్మలా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ,మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో ముఖ్య గ్రామా కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా నల్ల శ్రీరామ్ మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా ఉండి సర్పంచులను,వార్డు సభ్యులను,ఎంపీటీసీలు,జెడ్పిటిసిని గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి,మండల ఎస్సీ,ఎస్టీ, బిసి సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు,కాడబోయిన గణేష్,భూక్య సజ్జన్,మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్,యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు కొంగరి ఉమేష్,మండల నాయకులు ఓడపెల్లి రవి, తోటకూరి పాండు కృష్ణ,మండల యూత్ నాయకులు మొగుళ్ళ హరీష్,పులిగిల్ల అఖిల్,దౌపాటి నరసయ్య,వంగ దశరథ,నీర్మాల, రామరాజు పల్లి గ్రామాల నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయునికి చిరు సత్కారం

కాటారం,ఆగస్టు 29 నవభూమి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ వాస్తవ్యులు హాట్కార్ రమేష్ నాయక్ గత కొద్ది కాలంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.ఇటీవల పదోన్నతి పొంది ప్రధాన ఉపాధ్యాయుడిగా దామెరకుంట లోని ఎస్సీ కాలనీ లో గల ప్రభుత్వ పాఠశాలలో చార్జి తీసుకున్న సందర్భంగా ఆదర్శ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శుక్రవారం రోజున సాయంత్రం ఘనంగా సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# వరంగల్ ఎంపీ కృషికి ఫలితం

- సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లో ఉద్యోగులను నియమిస్తూ గ్రీన్ సిగ్నల్
- పలుమార్లు కేంద్రమంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎంపీ
- వరంగల్ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన కేంద్రప్రభుత్వ ఉద్యోగులు
- వరంగల్ ఎంపి, డా.కడియం.కావ్య



జనగామ నవభూమి ప్రతినిధి: వరంగల్ఎంపి కృషికి ఫలితంగా సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్లో ఉద్యోగులనునియమిస్తూ కేంద్రప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్యకు కే%శీ%ద్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వరంగల్ సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ త్వరలోనే ప్రారంభం కానుంది. దీని కోసం చాలా కాలంగా కృషి చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రయత్నాలు ఫలించాయి. వరంగల్‌లో వెల్ నెస్ సెంటర్ లో సిబ్బంది ఏర్పాటు కోసం ఎంపీ నిరంతరంకేంద్రమంత్రులనుకలసిపట్టుదలతోసాధించారు. ఈసంద ర్భంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వరంగల్ ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈసందర్భంగా వరంగల్ ఎంపీ మాట్లాడుతూ,వరంగల్ సీజిహెచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్ త్వరలోనే ప్రారంభం కానుందని వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుతో సిబ్బందిని వెంటనే నియమించాలని కేంద్రమంత్రిని కలసి కోరినట్లు ఎంపీ తెలియజేశారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం వెల్ నెస్ సెంటర్‌లో సిబ్బంది నియామకానికి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి వెల్ నెస్ సెంటర్లో 13 మంది ఉద్యోగులు ఉంటారని, వీరిలోడాక్టర్లు,నర్సులు, ఫార్మసిస్టు అటెండెంట్లు, ఇతర సిబ్బంది ఉంటారని తెలిపారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు, వారి కుటుంబాలు చికిత్స కోసం హైదరాబాద్‌కి వెళ్ళాల్సి వచ్చేదని, ఇప్పుడు వరంగల్‌లోనే వైద్య సదుపాయం అందుబాటులోకి రానుందని ఎంపీ స్పష్టం చేసారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇదిమరింతఉపయోగపడు తుందనితెలిపారు. వరంగల్తో పాటు దేశవ్యాప్తంగా కొత్తగా 22 సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించిందని ఇందుకోసం మొత్తం 286 పోస్టులు మొదటి దశలో 88 పోస్టులకు మంజూరు ఇవ్వడం జరిగిందని ఎంపి తెలిపారు

## తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ




మహాముత్తారం ఆగస్టు29 నవభూమి: జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో టీజీఈ జెఎసి ఆధ్వర్యంలో భోజనవిరామ సమయంలో తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ గెజిటెడ్ అధికారులు కార్మిక పెన్షనర్ల సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రావిస్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా జేఏసీ కో చైర్మన్ ఏ తిరుపతి మాట్లాడుతూ.. 2024 సీపీఎస్ ను దుర్మార్గంగా అమలు చేస్తున్న రోజు నుండి నేటి వరకు 20 సంవత్సరాలుగా దాని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యమాలు జరుగుతున్నప్పటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తదుపరి తెలంగాణలో ఉద్యోగ సంఘాల పోరాటాల మేరకు 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో ద్వారా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చినందున తెలంగాణ ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నామన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారు. కావున తెలంగాణలో కూడా పాత పెన్షన్ విధానం పునరుద్ధరించ పడుతుందని ఆశిస్తున్నాము. అందుకే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి కట్టుబడి పాత పెన్షన్ పునరుద్ధరించాలి అని కోరుతూ" సిపిఎస్ /యుపిఎస్ వద్దు పాత పెన్షన్ ముద్దు" అని నినదీస్తూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినాన్ని పాటిస్తూ జరగబోయే పాత పెన్షన్ సాధన పోరాట సభకు యావత్ తెలంగాణ ఉద్యోగులు అందరూ జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో తాహాసిల్దార్ శ్రీనివాస్ మరియు ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ..రాష్ట్రంలో దాదాపుగా 206 సంఘాల ఐక్యతతో కూడిన జెఏసి ఏర్పడడం సంతోషించదగ్గ విషయమని, సిపిఎస్ విధానం రద్దు అయ్యేంతవరకు పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిటిఎఫ్ మండలాధ్యక్షుడు జాటోత్ రాంసింగ్, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా రవీందర్, యుటిఎఫ్ జిల్లా బాధ్యులు రఘుపతి రెడ్డిగా, లావిడియా ప్రకాష్ ,హట్కర్ దేవ్ సింగ్ డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్, తడన్ల సంపత్, యుటిఎఫ్ మండల బాధ్యులు వివిధ సంఘాల బాధ్యులు ఉద్యోగ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవాలయాలు మన ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలు: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి,ఆగస్టు 29,నవభూమిన్యూస్:– కడ్తాల్ మండలంకానుగుబావి తండానిర్మాణంలో ఉన్న తుల్జాభవానీ మాతా దేవాలయాన్ని సందర్శించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ రాఘవేందర్ రెడ్డి.దేవాలయ అభివృద్ధికి సహకారంలో బాగంగా రూ. 1,00,000(ఒక లక్ష)విరాళంతో పాటు ఆలయ పెయింటింగ్ పనుల పూర్తికి హామీ ఇవ్వడం జరిగింది.కడ్తాల్ మండలం కానుగుబావి తండాలో పర్యటనలో బాగంగా నిర్మాణంలో ఉన్న తుల్జా భవాని దేవాలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ..కానుగుబావి తండా తుల్జా భవానీ మాత దేవాలయ అభివృద్ధికి తండా ప్రజల కోరిక మేరకు ఇచ్చిన హామీ మేరకు తన వంతు సహకారంగాఆలయ మొదటి దశ నిర్మాణానికి రూ.ఒక లక్ష(1,00,000) రూపాయలు విరాళం అందజేయడం జరిగిందని,అలాగే ఆలయచివరి దశ నిర్మాణంలో బాగంగా ఆలయ పెయింటింగ్ పనులను పూర్తి చేసి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని తెలియజేశారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..తుల్జా భవానీ మాత ఆలయాభివృద్ధికి అడిగిన వెంటనే మొదటగారూ.ఒక లక్ష రూపాయల విరాళం అందజేశారని,మళ్ళీ దేవాలయానికి ఎంతో ఖర్చుతో కూడుకున్న మొత్తం పెయింటింగ్ పనుల పూర్తి చేయుటకు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు,వారు తన ప్రయాణంలో గొప్ప స్థానాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బీక్య నాయక్,ఉప సర్పంచ్ పాండు నాయక్,ఆలయ కమిటీ సభ్యులు బీచ్య నాయక్,నరేష్,రాజుశ్రీను,రతన్,శివ,మహేష్,ప్రవీణ్,రాంచందర్, సేవ్యా, శంకర్,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు రాజేష్,తాలూకా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా,మండల అధ్యక్షులు బోసు రవి,పట్టణ అధ్యక్షులు కిరణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా పనిచేయాలి

పాలకుర్తి నవభూమి ఆగస్టు 29:రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు..జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పసునూరి నవీన్ అధ్యక్షతన, అన్ని గ్రామాల క్లస్టర్ ఇంచార్జ్ లతో త్వరలో జరగబోయే స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణ కొరకు శుక్రవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ హాజరై వారు మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అన్ని గ్రామల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరు కలిసి కట్టుగా పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారన్నారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి మండలంలోని అన్ని గ్రామలలో చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పుస్కూరి శ్రీనివాస రావు పాలకుర్తి మాజీ జెడ్పీటీసీ,మాచర్లఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ,కారుపోతుల వేణు ఎఫ్ఏసీఎస్ వైస్ చైర్మన్, జరుపుల బాలు నాయక్ జిల్లా నాయకులు,ముస్కు రాంబాబు ఐలమ్మ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బానోత్ మహేందర్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు,కమ్మగాని నాగన్న పాలకుర్తి మాజీ ఎంపీటీసీ,కదుదుల కరుణాకర్ రెడ్డి పాలకుర్తి పట్టణ అధ్యక్షులు,లకావత్ వెంకట్,మండల యువజన నాయకులు,జోగు గోపి నియోజకవర్గ సోషల్ మీడియా కోర్డినేటర్, కత్తి సైదులు వల్మిడి మాజీ సర్పంచ్, గర్వందుల మల్లేష్ పాలకుర్తి సోషల్ మీడియా అధ్యక్షులు,బీరెల్లి రవి వర్మ,లకావత్ సురేష్,కళింగరావు క్లస్టర్ ఇంచార్జ్,గూడ దామోదర్,కారుపోతుల వెంకటయ్య,జంపాల అంజయ్య,గూడ రాఘవులు,నక్క నాగన్న,వేణు రావు,తాడేం రవి,పర్శరాములు,అన్ని గ్రామల ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ లు,అన్ని గ్రామాల ఇంచార్జులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ సోషల్ మీడియా,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విచారణ చేపట్టిన ఎంక్వయిరీ అధికారి రాము



మహాముత్తారం ఆగస్టు 29 నవభూమి: మహాముత్తారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో జరిగిన మోసం అందరికీ తెలిసిందే. బ్యాంకులో జరిగిన మోసాలపై శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంచిర్యాల రీజనల్ ఆఫీసు నుండి ఎంక్వయిరీ అధికారి రాము మహాముత్తారం వచ్చి మేనేజర్ ను విచారించాడు. బాధితురాలు కొప్పుల చంద్రక్క ఎలా మోసపోయిందో వివరాలు తెలుసుకున్నాడు. మండల కేంద్రానికి చెందిన మరో మహిళ కూడా మోసపోయిందని ఇంకా అలాంటి ఎంతోమంది అమాయక ప్రజలకు మోసం జరిగినట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు అజ్మీర పుల్ సింగ్ ఎంక్వయిరీ ఆఫీసర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంక్వయిరీ అధికారి మాట్లాడుతూ.. మహాముత్తారం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కొంతమంది ఖాతాదారులకు జరిగిన మోసం వాస్తవమని అన్నారు. బ్యాంకులో రైతుల క్రాప్ లోన్ లు రెన్యువల్ చేయడానికి మధ్యవర్తులు ఉండకూడదన్నారు. బ్యాంకులో మోసపోయిన ఖాతాదారులకు తిరిగి డబ్బులు చెల్లించాలని ఎంక్వయిరీ అధికారి రాము మేనేజర్ సంతోష్ కు సూచించారు. మేనేజర్ పై వచ్చిన ఆరోపణలను విలేకరులు ప్రశ్నించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అతనిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. బ్యాంకులో పనిచేసే ఏ అధికారి కూడా తప్పు చేయకూడదన్నారు. తప్పు చేస్తే రిమూవ్ ఫర్ సర్వీస్ చేస్తామని తప్పులను ఉపేక్షించబోమన్నారు. ఎవరైనా బ్యాంకు నిబంధనలకు లోబడే పనిచేయాలని అధికారులకు రాము సూచించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర పుల్ సింగ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు మందల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాధారపు స్వామి, రామటెంకి సమ్మయ్య, బాధితులు కొప్పుల చంద్రక్క, రవి, తదితరులు పాల్గొన్నారు.

## దొబ్బలపాడు ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్స్




మహాముత్తారం ఆగస్టు 29 నవభూమి: జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బలపాడు ఆధర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్స్ తీసుకుంటున్నట్టు ప్రిన్సిపాల్ మహ్మద్ శరీఫ్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పాఠశాల లో ప్రతీ తరగతిలో మిగిలిన సీట్ల కోసం ముఖ్యంగా 6వ తరగతి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు టిసి, బోనాపైడ్, ఆధార్ కార్డు మరియు ఇతర సర్టిఫికెట్స్ తో పాఠశాలకు హాజరు కావాలని చెప్పారు. పూర్తి వివరాల కొరకు 9533441756 నెంబర్ ని సంప్రదించగలని కోరాడు.

## నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మహాముత్తారం ఆగస్టు29 నవభూమి: నేతకాని కుల సమాజానికి నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నేతకాని సంఘం మండల నాయకులు రత్నం రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీ ఎలక్షన్స్ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతకాని కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాడని దానిని నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరాడు. నేతకాని కులస్తులు సామాజిక,ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం తగు న్యాయం చేయాలని అన్నాడు. నేతకాని కులస్తులందరూ ఏకతాటిపై నడిచి తమ హక్కులను సాధించుకోవడానికి ముందుకు రావాలని కోరాడు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికీ జైలు శిక్ష.జరిమానా:ఎస్సై మాధవరెడ్డి



కల్వకుర్తి ఆగస్టు 29 నవభూమి న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరికీ జైలు శిక్షతోపాటు జరిమానా విధించడం జరిగిందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. వివరాలు ఉరుకొండ మండలం మాదరం గ్రామానికి చెందిన అల్లాడి రాజశేఖర్ కు 24 గంటల జైలు శిక్షతోపాటు 100 రూపాయలు జరిమానా,2),గంటి రమేష్ వెంకటయ్య.తూర్కలపల్లి. చారకొండ మండలం రెండు రోజుల జైలు శిక్ష తో పాటు వంద రూపాయల జరిమానాలను జూనియర్ సివిల్ జడ్జికావ్య జాడ శిక్షలు విధిస్తూతీర్పు ఇవ్వడం జరిగింది అని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవని ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్లకుభూమి పూజ చేసిన మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్

కల్వకుర్తి,ఆగస్టు 29,నవభూమిన్యూస్ కల్వకుర్తి ప్రతినిధి:– కల్వకుర్తి మున్సిపాలిటీలోని ఏడవ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల కు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు సంతు యాదవ్, చెన్నకేశవులు సుభాని, రావుల శ్రీనివాసులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

